**ప్రజల మాట ప్రగతి బాట**

**ఖానాపూర్ నియోజకవర్గం**


రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన హరితహారం మొక్కలు


నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనం

# ప్రగతిలో నాగాపూర్ ముందంజ

- పల్లె ప్రగతితో మారిన రూపురేఖలు
- అందుబాటులో సకల సౌకర్యాలు
- మొక్కలతో కొత్త అందాలు
- రూ. 20 లక్షలతో నూతన పంచాయతీ భవనం
- అభివృద్ధికి కేరాఫ్ నాగాపూర్

పెంబి, అక్టోబర్ 29 : పల్లెల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది. పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామ రూపురేఖలే మారాయి. ప్రత్యేక నిధులతో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. గత పాలకుల హయంలో జరుగని అభివృద్ధి పనులు ఐదేండ్లలో పెద్ద ఎత్తున జరిగాయి. మండలంలోని నాగాపూర్ గ్రామం ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నది. నూతనంగా ఏర్పడిన నాగపూర్‌లో 550 మంది ప్రజలు నివసి స్తున్నారు. నాగాపూర్ నూతన పంచాయతీగా ఏర్పాటైంది. ఆనంతరం గ్రామంలో చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామ ముఖచిత్రమే మారి పోయింది. రూ. 2 కోట్లతో రావి చెరువును పునరుద్ధరించడంతో రెండు పంటలకు సరిపడా సాగునీరందుతున్నది. బురద రోడ్ల స్థానంలో సీసీ రోడ్లు నిర్మించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ శుద్ధమైన తాగునీటిని అందిస్తూ మహిళల ఇబ్బందులు తీర్చారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఖాళీ స్థలాలు, రోడ్లకు ఇరువైపులా తీరొక్క మొక్కలను నాటారు. దీంతో గ్రామం హరిత అందాలను సంతరించుకున్నది. రూ. 12 లక్షలతో వైకుంఠధామం, రూ. 2.5 లక్షలతో సెగ్రిగేషన్ షెడ్డు నిర్మించారు. నర్సరీ, పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసి వివిధ రకాల మొక్కలు నాటారు. పంచాయతీకి ట్రాక్టర్‌ను సమకూర్చి నిత్యం తడి, పొడి చెత్తను సేకరించి డంప్ యార్డుకు తరలిస్తున్నారు. జీపీ ట్యాంకర్ ద్వారా హరితహారం మొక్కలకు నీరందిస్తున్నారు. అలాగే క్రీడా మైదానం ఏర్పాటు చేశారు. వీధి లైట్లను ఏర్పాటు చేశారు. రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న పంచాయతీ భవనం చివరి దశలో ఉంది.


రూ. 2 కోట్లతో పునరుద్ధరించిన రావి చెరువు



గ్రామంలో నిర్మించిన వైకుంఠధామం

### సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం..



ఎప్పుడు జరగని అభివృద్ధి ఈ ఐదేళ్ల కాలంలో గ్రామంలో జరిగింది. ఇంకుడుగుంతల నిర్మాణం చేపడుతున్నాం. రూ. 2 కోట్లతో రావి చెరువును పునరుద్ధరించడంతో గ్రామంలో రెండు పంటలకు సరిపడా సాగునీరందుతున్నది. గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు మంజురు చేస్తూ నిరంతరం కృసి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికే ఓటు వేస్తాం

- బోసు సునీత, సర్పంచ్, నాగపూర్

### పల్లె ప్రగతితో అభివృద్ధి..



ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. నాగపూర్ గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. వంద శాతం ఇంకుడుగుంతల నిర్మాణ మే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్డు, హరిత హారం మొక్కలు, నర్సరీ, సీసీ రోడ్ల నిర్మా ణం తో గ్రామం ప్రగతి పథంలో దూసుకెళ్తున్నది.

- సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో

# పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం..

దస్తురాబాద్, అక్టోబర్ 30 : పోలింగ్ కేంద్రా ల్లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తహసీల్దార్ ఎండీ జాకీర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలతోపాటు, ఆయా గ్రామాల్లో పలు పోలింగ్ కేంద్రాలను సోమవారం ఎంపీడీవో విజయ్ భాస్క ర్ రెడ్డితో కలిసి సందర్శించారు. పోలిం గ్ కేంద్రాల్లో చేపట్టిన పనులను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ర్యాం పులు, విద్యుత్, మంచినీటి సరఫరా ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. సిబ్బంది, ఓటర్లకు ఏలాంటి ఇబ్బంది ల్లేకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కాగా బుధవారంతో నూతన ఓటర్ల నమోదు దరఖాస్తుల ముగుస్తుందని, 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఆర్ఐ గంగన్న, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్, హెచ్‌ఎం కోట వేణు పాల్గొన్నారు.


పోలింగ్ కేంద్రంలో విద్యుత్ పనులు పరిశీలిస్తున్న అధికారులు

# బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం

- ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్
- జన్నారంలో పార్టీ కార్యాలయం ప్రారంభం

జన్నారం, అక్టోబర్ 30 : రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొంది, మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ఖానాపూర్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మండలాధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలనే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని దీమా వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఐక్యతతో పనిచేయాలని సూచించారు. ప్రతీ గ్రామంలో బూత్ లెవల్ కమిటీ ఏర్పాటు చేసి, ఎక్కడి వారు అక్కడే ఇంటింటా ప్రచారం చేయాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించాలని సూచించారు. రాబోయో 28రోజుల పాటు ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సీపతి బుచ్చన్న, కో అప్షన్ సభ్యుడు మున్వర్ అలీ ఖాన్, రియాజుద్దీన్, సత్యం, తోకల సురేశ్, నసీమ, జక్కుల సురేశ్, రవి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్

# సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష


కోశగుట్టలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెంబి, అక్టోబర్ 30 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కోశగుట్ట, రావిగూడ, మెరునిపరుపు గ్రామంలో ఇంటింటా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, 24 గంటల నిరం తర విద్యుత్‌తో పాటు పలు సంక్షేమ పథకాలు బీఆర్ఎస్‌ను మూడోసారి గెలిపించనున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకే ఓటు వేసి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. సర్పంచ్ టేకం రాజు, నాయకులు భూక్యా గోవింద్, కున్సోత్ విలాస్, గాండ్ల శంర్, సుతారి మహేందర్, బానవత్ రూప్‌సింగ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో బీజేపీ నాయకుల చేరిక


హైదరాబాద్ వెళ్తున్న బీజేపీ నాయకులు

లోకేశ్వరం, అక్టోబర్, 30 : మండల బీజేపీ అధ్యక్షుడితో సహా దాదాపు 1000 మంది కార్యకర్తలతో మంత్రి కేటీఆర్ సమక్షంలో సోమవారం సాయంత్రం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు లోకేశ్వరం నుంచి హైదరాబాద్‌కు వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరామని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామ రక్ష అని తెలిపారు.